ఆంధ్ర సిమెంట్ కంపెనీ లిమిటెడ్, మద్రాసు.

నోటీసు

దిగువ అంశములు దర్శించే నిమిత్తం, ఆంధ్ర సిమెంట్ కంపెనీ లిమిటెడ్, షేరు హోల్డర్ల ఎదహారవ వార్షిక సర్వసత్య సమావేశము, మద్రాసు-8, రాయపేట, నెం. 55, పీటర్సు రోడ్డు నందలి కంపెనీ రిజిస్టర్డు ఆఫీసు వద్ద 22-5-54 తేది శనివారం నా. 4 గం॥కు జరుగును

1. 31-12-53 తో అంతమైన సంవత్సరము నకు, డైరెక్టర్ల నివేదిక, ఆడిటు చేయబడిన ఆదాయవ్యయ పట్టిక, లాభనష్టముల కాతా అందుకొని ఆమోదించుట.
2. డివిడెండ్లు డిక్లేరు చేయుట.
3. కొటేషన్ ప్రకారం రిపైరగుట తిరిగి ఎన్నుకొనబడుటకు అర్హులైన:
   1 శ్రీ ఎన్ వి రామకృష్ణా రెడ్డి.
   2 అబ్దుల్లాభాయ్ ఎం. భిగిత్
   3. వి. ఎస్. రాఘవరామశాస్త్రిగార్ల స్థానే డైరెక్టర్లను ఎన్నుకొనుట.
4. ఈ సంవత్సరానికి ఆడిటర్లను నియమించి వారి పారితోషికము నిర్ణయించుట. రిపైరగుచున్న ఆడిటర్లు అర్హుల్యయ్యి అండ్ కో తిరిగి నియమింపబడ గోరుచున్నారు.
5. శిల్పంకికి బోనసును ధృవపరచుట
6. కంపెనీ వారిచ్చిన విరాళములను ధృవపరచుట.
7. సమావేశములో ముందుగా క్రమమైన నోటీసు యివ్వబడి ప్రవేశ పెట్టబడు యే యితర విషయమైనా
8. దిగువ ప్రత్యేక తీర్మానములను దర్శించి, ఉచితమని తోచినచో, సవరణతో గాని, సవరణ లేకుండ గాని పాసు చేయుట.

ప్రతిపాదింపబడవలసిన ప్రత్యేక తీర్మానము:

1. కంపెనీ ఉద్దేశ్యముల గురించి కంపెనీ మెమొరాండం అఫ్ అసోసియేషన్ నియమము 3 వ క్లాజు, 15 వ సబ్ పేరా తరువాత దిగువ తెలిపిన కొత్త సబ్ క్లాజులను, 15 ఏ, 15 బి సబ్ క్లాజులుగా చేర్చి మార్చుట.

15-ఏ. "కంపెనీ నిబ్బంది, లేదా మాజీ నిబ్బంది శ్రేయస్సు నిమిత్తం, వారికి, వారి భార్యలకు, కుటుంబానికి, ఆశ్రితులకు, లేదా వారిమీద ఆధారపడి వున్నవారికి ఇండ్లు, నివాస స్థలములు, గృహములు నిర్మించుటకు, లేదా నిర్మాణమునకు విరాళము లిచ్చుటకు, లేదా ధనము, పింఛనులు, అలవెన్సులు, బోనస్సు ఉదితర మొత్తములు మంజూరు చేయుటకు, ప్రావిడెంటు లేదా యితర అసోసియేషనులు, ఇన్ స్టిట్యూషనులు, నిధులు, ట్రస్టులు నిర్మించుటకు, వాటికి విరాళము లిచ్చుటకు, వారికి విద్యా సంస్థలు, క్రీడా మందిరములు, ఆస్పత్రులు, డిస్పెన్సరీలు ఏర్పాటు చేయుటకు, అట్టివాటికి విరాళము లిచ్చుటకు, వైద్య చికిత్సలు, కంపెనీకి ఉచితమని తోచిన యితర సహాయము కల్పించుటకు;

"స్థానిక ప్రాధాన్యతవల్ల గాని, ప్రజా హిత దృష్ట్యాగాని, అన్యథాగాని, రైతాంగాను, యితరత్రాను, కంపెనీవల్ల సహాయము, ప్రోత్సాహము పొందుటకు అర్హమైన దర్శన, ప్రజోపకార, మత, విద్యా, విజ్ఞాన, జాతియ తదితర సంస్థలకు, లక్ష్యములకు విరాళము లిచ్చుటకు, యితరత్రా సహాయము చేయుటకు, ధనము యిచ్చుటకు, ధనమునకు గ్యారంటీ చేయుటకు:

2. ఈ కంపెనీకిని, ఆంధ్ర యింజనీరింగ్ కంపెనీ లిమిటెడ్‌కును మధ్య యిప్పుడు అమలులో వున్న మేనేజింగ్ ఏజన్సీ అగ్రిమెంటు షరతులను మద్రాసు హైకోర్టులో సి ఎస్. 146 ఆఫ్ 1953, మరియు ఓ. ఎస్. 61 ఆఫ్ 1953 రాజీ డిక్రీ ప్రకారం మార్పు చేసే నిమిత్తం యిందుమూలంగా అనుమతి యిచ్చుటకు తీర్మానింపదగినదై వున్నది.

(డైరెక్టర్ల బోర్డు అనుమతి)

ఆంధ్ర సిమెంటు కంపెనీ లిమిటెడ్ తరపున
విజయవాడ, 19-4-54 } డి. ఎస్ దత్, కార్యదర్శి

నోటు:- డివిడెండ్లు మంజూరు కాబడిన యెడల 22-5-54 నుండి చెల్లింపబడును. డివిడెండు వారంట్లు, మీటింగు తేదీనాటికి కంపెనీ రిజిస్టర్లలో పేర్లు నమోదై వున్న షేరుహోల్డర్లకు పోస్టులో పంపబడును.

వైద్య సోదరులకు విజ్ఞప్తి

గవర్నమెంటు రిజిస్టర్డు ఆయుర్వేద డిస్పెంసరీలు పోను ద్వారా పొందవచ్చును. వివరములకు 0-4-0 స్టాంపులు పంపవలెను

డాక్టర్ యం. సూర్యనారాయణ,
గుప్తి ఆర్. ఎస్ (పోస్టు) అనంతపురంజిల్లా.

కుష్ఠారి
భావాజీగారి వరప్రసాదం

సమస్త చర్మవ్యాధులకు ఖచ్చితము గుణము లేదని బుజువు చేయువారికి రు. 1,116/- బహుమానము

— పథ్యము లేని కొప్ప మందు —

కురు, బొల్లి, రాగివర్ణ మేహ పొడలు రేగు కుష్ఠము, సవా మేహ పల్లపొడలు, కరి మేహము, దురద, కొక్కు, చర్మము మొదలగు భారతి మెత్తని, చురుకు మొదలగునవి సంజీవిని గా కుదిర్చి బలమిచ్చును.

సెల మందు సీసా రు 5-0-0

శ్రీ రామజోగి ఆయుర్వేద నిలయం
పిఠాపురం, తూ॥గో॥ జిల్లా.

చిన్నకథ

శ్రీ

వేటూరి ఆనందమూర్తి

అనుకొన్న ప్రకారం కాశ్యప డ్రెస్ తీసుకొని నిద్దమయారు. హాపారుమీద ఈలవేసు కొంటూ కిటికీలోంచి క్రిందికి చూశారు. అతనికి ప్రపంచమంతా ఎక్కడో ఉన్నట్లనిపించింది ఏదో ఆలోచిస్తున్నాడు. గోడ గడియారం ఒకటి కొట్టింది తన ఉనికి గుర్తించి చటుక్కున తలుపుదగ్గరి కెళ్లాడు ఎవరూ లేరు వచ్చి కుర్చీలో కూర్చున్నాడు టేబిలీ మీద 'ఆఫ్ హ్యూమన్ బాండేజి' పడి ఉంది అందుకొని చదివిందే అయినా మళ్లా ఓసారి పేజీలు తిరగేయడం ప్రారంభించాడు. టేబులో కలం తీసి ఏవో అండర్లైను చేసుకొన్నాడు. తన్మయుడై చదువుతూ కొంత కథ సందుకొన్నాడు. ఒక అధ్యాయం ముగిసింది తలుపుతోసి చూశాడు ఎవరూ లేరు ఏమీ తోచక పుస్తకం లోపలి తెల్లకాగితం మీద "లా యూస్ ట్రూత్" అని అక్షరాలు చెక్కి నగిషీచేస్తూ చూస్తున్నాడు. గోడ గడియారంలో రెండు వినపడ్డది తలుపు తోసుకుని ప్రవేశించాడు రామం 'హల్లో అంటూ కాశ్యప కలం మూశాడు. 'ఆలస్య మయిందోయ్' అంటూ రామం కుర్చీదగ్గర కొచ్చాడు

కాశ్యప గడియారం కేసి చూస్తూ,, 'ఒకటి కాస్తా రెండవుతోంది నువ్వింకా రావు, ఏమిటా అని ఆలోచిస్తున్నా, ఆ చెదవ మెయిల్లో నువ్వూ లేటుచేశావు' అన్నాడు.

'ఐయలు చేరే సరికే కొద్ది ఆలస్యమైందోయ్-అన్నట్లు మెయిలెందు కొచ్చిం దిప్పుడు' అంటూ డాయరీ కింద పడివున్న ఎక్స్‌ప్రెస్ డెలివరీ లెటర్ కవరు అందుకొని రామం 'మీ నాన్నగారి దస్తూరీ అల్లేవుంది,' అన్నాడు.

'నాన్న దగ్గర్నించే, మెయిలు లేటుట, పోస్టుచెదవ ఆలస్యంగా తెచ్చారు.'

'అవాకథ: ఏమిటి విశేషం; అంతా క్షేమమేగా?' 'ఆ, ఆ,-ప్రస్తుతం మనకేమం ఆలోచిస్తున్నారు' 'ఏమిలోయ్. ఏ మాట పట్టివ్వకుండా మాట్లాడుతున్నావ్, కాస్త బయటపడు.'

'క్లింట్లో ఏముంది రామూ దాచడానికి? ఏదో సంబంధం.

'పెళ్ళికొడుకట్లే చెప్పవేం. ఏవూరూ ఏమిటి కథ?

'ఈ ఊరేట. పిల్లకండ్రి సీతారామ నగరులో రఘుపతిగారని డాక్టరుట. అమ్మాయి ఎకనమిక్సు ఎమ్మే పైన లియరుట సంగీతం, కుట్టుపని బాగా వచ్చునట. ప్రస్తావన జరిగిందని నిన్ను రేపు సోమవారంనాడుసాయంత్రమే పెళ్ళిచూపుల కేర్పాటు చేయుంచమని కోరుతూ నా వివరాలన్నీ కూడా తెలుపుతూ, వాళ్ళకి నాతోబాటే ఎక్స్‌ప్రెస్ లెటర్ రాశామనిన్నూ నాన్న రాశాడు. మూన్నాళ్ళ సెలవుమీద నాన్న రేపు పొద్దున మెయిల్లో వస్తున్నాడు. అన లీ మన్ మొన్న సెలవుల్లోనే కొట్టిగా వచ్చింది లే.

'శుభమస్తు' చెప్పకనేపోయావు సంగతంతా పెళ్ళికొడుకు వస్తమాట! రేపయినా చూపు లివాళే అన్నట్లు డ్రెస్ చేశావ్:అన్నాడు రామం. చిరునవ్వుతో కాశ్యప ధన్యత చెప్పి తైమవుతోంది. పెడదామా మరి "అమర భూపాలీ" కేగా! రేపేట ఆఖరి రోజు. విస్తరయాక సాయంత్రం అలా వెళ్ళి టొపాగ్రఫీ చూసుకొద్దాం' అన్నాడు కాశ్యప ఉత్సాహానికి రామం సంతోషపడి 'అలాగే' అని టేబిల్ మీది పుస్తకం చేత్తో అందుకొన్నాడు కాశ్యప గది తాళం వేశాడు. ఇద్దరూ బయటికి వచ్చారు.

కాశ్యప పాతికేళ్ళ యువకుడు. ఎకనమిక్సు ఎమ్మే పస్టు క్లాసులో పాసయి, ఏడాదినుండీ ఫైనాన్సు డిపార్టుమెంటులో పని చేస్తున్నాడు రామచంద్ర అతని స్నేహితుడు. వయసులో కాశ్యప కన్నా ఏడాది పెద్ద. వివాహమై ఆవూళ్లోనే కాపురం పెట్టాడు వైకాలజీ ఎమ్మే కాశ్యపతోనే పూర్తిచేసి ప్రస్తుతం రిసర్చి చేస్తున్నాడు.

థియేటరు ముందు ఆనాడు జనం వల్లగానే ఉన్నారు. రెండున్నర కౌంటరులో అసలు జనమే లేరు యీపాయ పావలా టికెట్లు కొనడం, సెకండు క్లాసవనడం ఒకేమారు జరిగాయి. వెంటనే హాలులోకి ఎంటరయారు. ఆ పైరోలో వాలుగు సీట్లు ఖాళీగా ఉన్నాయి పెళ్ళిచోటు ఆక్రమించు కొంటూ యదాచిదిగా హాలంతా ఓ మారు కలయజూశారు. మిత్రద్వయం అంతలోకే రెండున్నర లోంచి "హల్లో" అన్న అవ్యక్త శంకరం కాశ్యప చెవుల పడింది. అందీ అందని యెఱుకతో, వెంటనే ఎదోలాగు హల్లో అన్నాడు కాశ్యప. కర్టెన్లు గబగబా మూసేశారు. అంతా నిశ్శబ్దమైంది-ఇండియన్ సర్వీసు ఫిల్మ్ జరుగుతోంది. నెమ్మదిగా అడిగాడు రామం గారి గోంతుకతో, ఎవరోయ్ వాళ్ళు?

"నాకూ సరిగా గుర్తురావడం లేదురామూ, ఒకవేళ ఇదిగో - యిదిలేదూ-ఏడాది క్రితం బెంగుళూరులో యింటర్ కాలేజి కాంపిటీషన్లు జరిగాయే- అప్పుడు చూసిన అమ్మాయి కాదుగదా అనిపిస్తోంది అంతేకానీ. తను అప్పుడు బి యే.పాసయింది కాబోలు మ్యూజిక్ కాంపిటీషన్‌కి వచ్చింది. క్విన్ మేరీస్ నింది. పేరు గుర్తులేదనుకో- ఏదీ - పలకరించేందుకే వీలులేక పోయింది" అని ఓ మారు వెనక్కి చూశాడు కాశ్యప. ఏమైనా అంతు చిక్కుతుందేమోనని కాని లాభం లేదు. అంతా అగమ్య గోచరంగా వుంది.

రామం సంగతి కాశ్యపకి బాగా తెలుసు అందుకనే అన్ని వివరాలు తెలిసినంతవరకు చెప్పేశాడు అయినా "ఆ అమ్మాయికి కూడా ఏదైనా ప్రైజు వచ్చిందా?" అని అడిగాడు కాశ్యప చెప్పడానికి మరచిన విషయాన్ని పురస్కరించుకొని

ఆ అమ్మాయికి అందులో వచ్చింది అని కిందులో వచ్చింది అంతే. అప్పటి పరిచయమే ఆ తర్వాత కూడా ఓ సారో రెండు సార్లు విజ్ఞాన సమితిలోనూ అక్కడా కలుసుకొన్నాం ముఖ పరిచయమే అన్నాడు కాశ్యప

ఫిలు డివిజనంతా అయిపోయింది. సినిమా మొదలు పెట్టారు మధ్యలో రామం వెనక్కి చూశాడు. కొంచం చీకటికి కళ్ళు అలవాటు పడ్డం మూలాన గుడ్డిలో మెల్లగా మనకచీకట్లు కనిపిస్తాయి కాని పూర్వంచూచిన సీట్లలో ఎవరూ లేరు, బాగా పరకాయించి చూశాడు అనుమానానికి వీలులేని విధంగా ఒకరో ముందుగా కూర్చునివున్నారు ఇద్దరు వ్యక్తులు

"కాశ్యప్-ఒకరో ముందుకొచ్చారోయ్ వాళ్లు ఇద్దరునుకూడా" అని ఊదాడు చెవులో తన [illegible] చూస్తున్న కాశ్యప అదేమీ పట్టిం[illegible]డు, "ఇష్" అన్నాడు నెమ్మదిగా. ఊరుకో [illegible] కాని రామానికి సహజంగా ఉన్న ఔత్సుక్యం మాత్రం చల్లారలేదు. పది నిమిషాలయాక మళ్ళా అన్నాడు "సీట్లు మళ్ళామార్చి సరిగ్గా మన వెనకాలలోకి వచ్చేశారోయ్."

వినక తప్పిందికాదు, కాశ్యప ఓ మారు వెనుదిరిగి చూశాడు. సరిగ్గా తమ వెనకాలే వున్నారు ఎలకరిస్తే మాట అందేటంత దూరంలో కాని ఎవరూ మాటాడలేదు. ఏవో గాలిగొంతుకల గుసగుసలు మాత్రం వినపడ్డవి సినిమా జరిగిపోతోంది. దక్కటి సంగీతం హాయి హాయి మనిపిస్తూ ఒళ్లు పులకరిస్తోంది. రెండోధ్యాన తప్పింది కొద్దిగేపు ఇంటర్వెల్ యిచ్చాడు, లైట్లు వెలుగుగానే ఎవరో తెలుసుకొని ఎలకరించాలని వెనక్కి చూశాడు కాశ్యప కాని ఆ సీట్లలో వారెవరూ లేరు. ఎవరో మగాళ్లు కూచుని ఉన్నారు.

'ఏరీ?'

'ఆరె'

'ఆ అమ్మాయే అయితే! అప్పటి నా యెరుకలో మంచిదేనోయ్' అన్నాడు కాశ్యప రామానికేసి చూస్తూ, రామం మాట్లాడలేదు. చేతిరుమాళ్ల కుర్చీలలో వదేసి మాట్లాడకుండా యిద్దరూ బయటికొచ్చారు పొంటెనులో కాఫీ కాగుతూ చుట్టుపట్లంతా ఎరకాయించారు కావలసిన వాళ్ళెక్కడా కనపడలేదు వెళ్ల యింది. తలుపులు మూశారు "ఏమిటి చెప్పాయిది" అనుకొంటూ యిద్దరూ లోపలికి వచ్చారు. తమ సీట్ల దగ్గరికొచ్చేవరకూ తమ సీట్లు కాళీగా లేవన్న సంగతి వాళ్ళకి తెలియదు వాళ్లు వేసుకెళ్ళిన చేతిగుడ్డలు పక్క కుర్చీలలో వదిలివున్నాయి. దగ్గరకెళ్ళి ఏదో అనబోతూండగానే తీకంతం "క్షమించండి మీకత్యంతరం లేకపోతే-మేమిలా కూచుంటాం" అన్నది. కాశ్యపనోరు మూత పడ్డది. తప్పుకుండా ఆ అమా యిలే. "పరవాలేదు" అని అన్నోక్తిలోనే అవి ప్రక్కకుర్చీలలో కూర్చున్నారు. కాశ్యప, రామం. అంతా నిశ్శబ్దం ఒక్క పక్షున సినిమా ప్రారంభమైంది. రాము బుర్రలో రైళ్లు పరుగెడుతున్నాయి. కాశ్యప కలవరపడ్డాడు నాన్న ఉత్తరం జ్ఞాపకమొచ్చింది ఒకసారి కోటు జేబులో చెయ్యి పెట్టి చూసుకున్నాడు పైనఫేన్ తిరుగుతున్నా కాశ్యపకి చెమట పోసింది ఆలోచనలు తెగలేదు సినిమా అయిపోయింది.కర్టెన్లు గబగబా తీసేశారు అందరూ లేచారు. దారి తీశారు. ఎవరూ ఎవరితోనూ మాట్లాడడం లేదు జడ పదార్థాలలా వీళ్ళు ఏదో ఆలోచిస్తూ నడుస్తున్నారు ఆ అమ్మాయిలు ముందున్నారు. ఎవరో యింతలో కాశ్యపని దూసుకుంటూ ముందుకెళ్ళారు. అంతలోనే థియేటర్ వాకిట్లోకి సరిగ్గా ఆరోనెంబరు బస్సు సీతారామ నగరానికి వెళ్ళేది ఆగింది అందరూ దడదడ నడిచారు అనుకోకుండా దటుక్కున నడుగుపూ ఆ బస్సులోకే ఎక్కేశారు కండక్టర్ విజిల్‌తో బస్సు కదిలింది కాని యింతలోకే ఎవరో మోషనులో బస్సు ఎక్కారు కండక్టర్ బస్సు ఆపి వాళ్ళని దించేశాడు మళ్లా కదిలింది బస్సుపట్టణంలో బస్సులగోల ఎప్పుడూ యింతే; ఇదంతా క్షణంలో జరిగిపోయింది. చిరునవ్వుతో "అమ్మయ్య-అని మీరూ యిందులోనే వస్తున్నారా" అని అడిగింది ఆ అమ్మాయి అంతవరకూవున్న మౌనముద్రను భగ్నంచేస్తూ

"అవును" అని మాత్రమే అన్నాడు కాశ్యప చెమట పోస్తున్న ముఖం మీద చిరునవ్వు తెప్పించుకొంటూ, రామం ఏదో ఎరికిస్తూ ఉన్నాడు ఉహించిన ఊహల మీద విలువలు కట్టుకొంటూ

అమ్మాయిలకు సీటు దొరికింది వీళ్ళనుచున్నారు- తరిగి ఆ అమ్మాయే ప్రశ్నించింది.

"ఎందాకా వస్తున్నారు?" అని.

"టర్మినస్ దాకా! అని సమాధానం యిస్తూ కొంత తేరుకొని "మీరూ" అన్నాడు మర్యాదకొస్తున.

'దానికి ముందు స్టాపింగు దాకా'

ఇలా కొంత మాటలు జరిగినవి నలుగురికీ టికట్లు కాశ్యపే కొన్నాడు. మూడు టర్మినుకి, ఒకటి హాస్టలు రోడ్డుకి,

'ఇవాళ మాకు చాలా మంచి రోజండీ-మీరూ యిచేవస్తున్నారు, లేకుంటే అని ఏదో విషాదంతో కంపిస్తున్న స్వరంతో పలికింది సుశీల.

'ఏమి?' అన్నాడు కాశ్యప స్తంభించిన కంఠంతో. ఆ ప్రశ్న కాశ్యపకంటే కూడా ముందురామం నోటివెంటే వచ్చింది.

'ఉదయం పదింటికే మా నాన్నగారు డ్యూటీ మీద హాస్పిటలికి వెళ్ళిపోయారు. నాకేమీ తోచలేదు. మాలతిను చూస్తానికని వాళ్ళహాస్టల్ వేపు వెళ్ళాను. పిచ్చాపాటీ అయాక థియేటరుకని బస్సులు దేరాయి. హాస్టల్ రోడ్డు నుండే ఎవరో యిద్దరు మమ్మల్ని వెంటబడి వారు మే మెక్కినదోటే ఎక్కారు దిగిన దోటే దిగారు. మొదట మల్లీశ్వరికని వెళ్లాము వాళ్ళు అక్కడికి వచ్చారు వా అనుకొని క్యూబేక్ చేసి చూస్తుంటే అయినా మళ్లామ్నాం లెమ్మని యిబువచ్చాం టికెట్లు తీసుకొన్నాం. మరికొంత సేపటికే వాళ్లూ దాపురించారు మాగుండెలాగి పోయినవు-సుశీల చెబుతూండ గానే బస్సు ఆగింది చాలామంది దిగిపోయారు లలితకూడా దిగింది. వీళ్ళయ్య అంటూండగానే బస్సు తిరిగి కదిలింది, సుశీల తిరిగి చెప్పటం ప్రారంభించింది, కాశ్యప రామం ఆతురతతో వింటూ కూర్చున్నారు

'మీరు కనిపిస్తారన్న మాటే కాని పలకరించే సావకాశం లేకపోయింది. వాళ్ళు మా వెనకాల చేరడంతో-ఒక నిజం చెబుతున్నాను సినిమా సినిమాగా చూడలేదు సేమ్. ఏదో అల్లరి మొదలెట్టారు. ఒకరో ముందుకొచ్చి కూచున్నాం-లేడ దిత వస్తుకోవాలని. వాళ్ళు కదిలివచ్చారు. ఎర్రక్రాయి తీసుకొన్నాం. ఆ పాడు టిక్కెట్లు అటూ యిటూ జనమా ఎవరూలేరు. ఎరిగిన వాళ్ళసలే లేరు, మళ్లా ఓరో ముందుకొచ్చి కూచున్నాం వాళ్ళు జరిగారు. ఇక లాభంలేదనుకొని ఇంటర్వెల్ యియ్యబోతారని తెలిసి ముందుగానే బయటకొచ్చాం మాకు భయమెక్కువైంది పరిచయులైనా వున్నారుగదా మీరు కూచున్నచోటికి వచ్చేశేద్దా మనుకొన్నాం వస్తే మీరు లేరు అక్కడ కూచున్నాం. ఇంతలోకి మీరూ వచ్చారు. అప్పుడే మీ చెప్పలేకపోయాను ఇప్పుడే కాస్త ధైర్యం చిక్కుతోంది. సినిమా హాల్లో గుర్తించలేదుగానీ ఆ కళ్ళ వళ్ళమంతా సుశీల ముఖంలో నుస్సుపంగా గోచరించింది

ఆ తర్వాతకూడా థియేటర్ బయట మా వెనకాలే దూసుకొంటూ వచ్చారు దైవింగా మనమంతా ఒకే బస్సులో ఎక్కేం. అదృష్ట వశాత్తు మోషనులో ఎక్కిన వాళ్ళిద్దరినీ కండక్టరే దింపేశాడు. ప్రతికాం. లలిత వాళ్ళ హాస్టల్ రోడ్డు దగ్గర దిగిపోయింది —' అని నిట్టూర్చింది సుశీల కాశ్యప విస్తుబోయి చూస్తున్నాడు. రామం నాలిక కొరుక్కున్నాడు.

మబ్బు విచ్చి ఆకాశం నిర్మలమైనట్లు అందరి హృదయాలు తేరపినపడ్డాయి అప్పటికే బస్సు బాలా ఖాళీ అయింది ఆ పల్లెసేవే బస్సు మెల్లిగా తేలికగా వెళ్ళి ఆ హుజీస్తూ నిట్టూర్చాడు.

దేశం మొత్తంపై కనీస వేతనాల నిర్ణయ సమస్య

—రాష్ట్ర మంత్రుల సమావేశంలో చర్చ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

కొన్ని తరగతులకు చెందిన పనివారికి కనీస వేతనాలను నిర్ణయించే కాలపరిమితిని 1954 డిసెంబర్ 31 వ తేదీవరకు పొడుగించే నిమిత్తం ప్రవేశపెట్టబడ్డ కనీస వేతనాల (సవరణ) బిల్లును ప్రజా ప్రతినిధుల సభ నేడు ఆమోదించింది.

ఈ చట్టం అమలులో ఎంతో విలంబన జరిగిందని ప్రతిపక్ష సభ్యులు ఎన్నో మ్యుఖంగా చేసిన విమర్శకు కార్మిక మంత్రి బదులు చెబుతూ, యిప్పుడు ఎట్టి పొడుగింపూ అవసరం వుండదని అన్నారు. ఆయన యింకా యిలా పేర్కొన్నారు:

"దేశం మొత్తం మీద, ఆయా ప్రాంతాలనుబట్టి కనీసపు వేతనాలు రు 1-2-0 నుంచి రు 2--0-0 వరకు వుండవచ్చునని కనీస వేతనాల కేంద్ర సలహా సంఘం సిఫారసు చేసింది

ఈ సిఫారసుపై రాష్ట్ర కార్మిక మంత్రుల సమావేశంలో చర్చించబడుతుంది ఈ విషయమై ఎట్టి చర్య తీసికోవచ్చునో అప్పుడు నిర్ణయించ బడుతుంది.

"ఈ చట్టాన్ని అన్ని పరిశ్రమలకు వర్తింప జేయాలని కొందరు కోరుతున్నారు కార్మికులు ట్రేడ్ యూనియన్‌లుగా సంఘం మటిటులు కాని పరిశ్రమలలో కనీస వేతనాలను నిర్ణయించడమే ఈ బిల్లు లక్ష్యం

"ఇక వ్యవసాయ కూలీలకు దీనిని వర్తింపజేసే విషయమై, ప్రారంభంలో పరిమితమైన చర్యలు మాత్రమే తీసికోవడం సాధ్యమౌతుందని ప్లాన్సింగ్ కమిషన్ సిఫారసు చెయ్యనే చేసింది.

"ఇండియావంటి సువిశాల దేశంలో వ్యవసాయ కార్మికులు ఏ మాత్రం సంఘటితులుగా లేనప్పుడు. యిట్టి విధానం అనివార్యమౌతున్నది. కేంద్ర సలహా సంఘం ఈ విషయమై కూడా పరిశీలించి, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ చట్టాన్ని నిర్దిష్ట ప్రాంతాలలో అమలుపరచ నారంభించాలని, అటుపిమ్మట దీనిని - గురించి సమీక్షించుకో వచ్చునని నిర్ణయించింది

బిల్లుపై తుదిసారి జరిగిన చర్చకు మంత్రి శ్రీ గిరిగారు బదులు చెబుతూ, ఈ చట్టం అమలుకు ప్రధానంగా బాధ్యత వహించవలసిన రాష్ట్ర ప్రభుత్వాలు దానిని పూర్తిగా స్వీకరించినందుకు తనకు హర్షం కలిగిందని, కేంద్ర ప్రభుత్వం అవసరమైనంతవరకు రాష్ట్రాల కృషిని సమన్వయ పరుస్తూ వుంటుందని, ఈ చట్టం ఉల్లంఘించబడిన సందర్భాలలో రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్య గైకొనగలవనే తన విశ్వాసమని అన్నారు.

బిల్లుపై తుది చర్చ జరిగినప్పుడు శ్రీ తుషార్ చటర్జీ (కమ్యూనిస్టు-పశ్చిమ బెంగాల్) మాట్లాడుతూ, కాలపరిమితిని ఈ విధంగా తరచు పొడుగించడం తన కిష్టంలేదని, ఇందుమూలాన గడచిన నాలుగు సంవత్సరాలుగా కార్మికులకు కనీస వేతనా లంటూ లేకుండా పోయినవని అన్ని తరగతుల పనివారికికూడా కనీసపు వేతనాలను నిర్ణయించాలని అన్నారు

శ్రీ బెజవాడ రామచంద్రా రెడ్డి (నేషనల్ డెమొక్రాట్-ఆంధ్ర) గారు మాట్లాడుతూ, చెన్నరాష్ట్రంలోను, ఆంధ్ర రాష్ట్రంలోను పెక్కు పారిశ్రామిక వ్యవస్థలలో కనీస వేతనాలు నిర్ణయించబడ్డవని, అయితే యిది సంతృప్తికరంగా అమలు జరుగుతున్నాయో లేదో తెలియదని అన్నారు

చిన్నచిన్న పారిశ్రామిక సంస్థలలో కనీస వేతనాలను నిర్ణయిం-చడంవల్ల, వాటిని చెల్లించలేక పెక్కు సంస్థలు మూతపడ్డవని కూడా ఆయన అన్నారు.

రేడియో

(ఏప్రిల్ 26, సోమవారం)

విజయవాడ 457.1 మీటర్లలో ఉదయం 6-55 స్వాగతం; 7-0 (తె. వా), 7-15 మద్రాసు బి వలె; 7-30 మద్రాసు వలె. 8-0 (ఆం వా); మధ్యాహ్నం 1-0 మద్రాసు బి వలె; 1-30 మద్రాసు ఎ వలె; 1-40 (హిం. తె వా); 2-0 మద్రాసు బి వలె, 2-15 వీర్ పరంపర – ప్రసంగం (హిం). (మద్రాసునుండి రిలే); 4-0(రి); సాయంత్రం 5-30 హరి త్యాగరాజరామ నరసింహశాస్త్రి (గా); 6-0 సంగీత శిక్షణ; 6-15 స్థానిక వార్తలు, వాతావరణం; 6-20 వాద్యబృందం; 6-30 గ్రామస్థుల కార్యక్రమం-మంచిరోజు కావాలి: పాట; విశేషాలేమిటి: ప్రాచీనాచార పరిశీలన: మంచిరోజు-ప్రసంగం: డా॥ గిడుగు వెంకటసీతాపతి; ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 (తె వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం-గోష్ఠిగానం; 7-30 (రి); 7-45 సారస్వతం ద్వారా చరిత్ర: ఆచార సంప్రదాయములు-ప్రసంగం: కోరాడ రామకృష్ణయ్య; 8-0 సుభద్రాపరిణయం-హరికథా కాలక్షేపం, అక్కిపెద్ది శ్రీరామశర్మ భాగవతర్; 9-0(ఆం-వా); 9-15 ప్రసంగం; (ఆం); 9-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ) 211.3 మీటర్లలో ఉదయం 6-55 స్వాగతం; 7-0 వాద్య సమ్మేళనం; 7-30 వి. శ్యామల (గా); 8-0 (ఆం. వా); మధ్యాహ్నం 12-30 ఎ కె నాగయ్యనాయుడు (వే); 1-30 (రి); 1-40 (హిం. వా); 1-50 (రి); 2-15 వీర్ పరంపర-ప్రసంగం(హిం): సాయంత్రం 5-30 ఎస్ రామం (గా); 6-0 (ఆం వా)-స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వార్తలు (ఆం); 6-15 రుక్మిణీ ఆళగప్పన్ (వీ); 7-0 (స్థా రి); 7-45 (రి); 8-30 వి రంగనాయకి (గా); 9-0 (ఆం. వా); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి) 270.3 మీటర్లలో ఉదయం 7-0 (తె.వా)—వాతావరణ సూచన; 7-15(రి); మధ్యాహ్నం 12-0 కార్మికుల కార్యక్రమం; 1-0 (రి); 1-30 (ఆం వా); 1-40 (రి). 1-50 (తె వా); 2-0 విలయ విద్యాంసుడు (క్లా); 4-0 వి పార్థసారథి(గా); సాయంత్రం 6-15 (రి); 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె వా); 7-15 గ్రామస్థులకార్యక్రమం; 7-30 జంత్రసమ్మేళనం; 8-0 వి ఎస్. రాఘవరావు; 9-15 'పిన్న ఒడ్డున' నాటిక 9-30 రామ్నాథ్ కృష్ణన్ (గా), చిత్తూరి గోపాలకృష్ణన్ (వ), మద్రాసు ఎ. కిడ్డన్ (మృ); 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ 414.0 మీటర్లలో ఉదయం 6-55 (రి); 7-0 (తె వా); 7-15 (రి); 7-45 రామకృష్ణ భక్త (గీ); 8-0 (ఆం హిం వా); 8-30 ఖయాల్-తోడి, 8-45 రామకృష్ణ భక్త (గీ. భ); మధ్యాహ్నం 12-30 (రి); 1-0 (రి); 1-50 (తె వా); సాయంత్రం 5-30 ఎస్. ఎల్. ఎస్. శాస్త్రి (వ); 6-30 (రి); 6-40 స్థానిక ప్రకటనలు; 6-45 గ్రామసీమ-శాతకర్ణి: బుర్రకథ; 7-0 (తె వా); 7-15 గ్రామసీమ-శాతకర్ణి (రెండవ భాగం); 8-0 ప్రసంగం (ఉ); 8-15 శ్రోతల ఉత్తరాలకు జవాబులు; 8-20 రామకృష్ణ భక్త (గీ); 8-30 ఖయాల్, దేశాగ్; 8-45 శంకరరావు (వి); 9-0 (ఆం. ఉ వా); 9-30 ఉప్పలపాటి అంకయ్య (గా); 10-30 ప్రసార సమాప్తి

పాక్ రాజ్యాంగ పరిపత్తు రద్దు

సాధించడానికియునైటెడ్ కమిటీ

కరాచీ, ఏప్రిల్ 23—ప్రస్తుతపు పాకిస్తాన్ రాజ్యాంగ పరిషత్తును రద్దు చేయించేందుకై ఉద్యమాన్ని నిర్వహించడానికిగాను సమిష్ట సంఘాన్ని స్థాపించాలని మిస్టర్ యం. ఉస్మానీ అధ్యక్షతన జరిగిన ప్రతిపక్షాల వర్కర్ల సమావేశంలో తీర్మానించబడింది.

అవామీ లీగ్, సోషలిస్టు పార్టీ, ఆజాద్ పాకిస్తాన్ పార్టీ, మరి రెండు ప్రతిపక్షాల ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరైనారు.

అయిదుగురు సభ్యులతో ఒక సంఘం నియమించబడింది. 30 వ తేదీన వర్కర్ల మహాసభకు ఈ కమిటీ ఏర్పాట్లుచేస్తుంది. ఈ మహాసభలో యునైటెడ్ కమిటీ కార్యవర్గం ఎన్నిక జరుగుతుంది.

దేశంమొత్తంలో వయోజనులకు వోటింగ్ హక్కులపై ఎన్నికలు జరపాలని కూడా ఈ కమిటీ ఉద్యమాన్ని సాగిస్తుంది.

రేవా అసెంబ్లీలోని చత్తర్‌పూర్ ద్విసభ్య నియోజకవర్గంలో రెండు స్థానాలకు జరిగిన బై ఎలెక్షన్‌లో కాంగ్రెసు అభ్యర్థులు గెలిచారు.

కాంగ్రెసు మహాసభ

మధురలో జరుగగలదా?

మధుర, ఏప్రిల్ 23—ఈసారి జరుగనున్న 60 వ కాంగ్రెస